రేపటి నుంచి క్రీడా పండుగ

- ఈనెల15 నుంచి సీఎం కప్ క్రీడలు షురూ
- 15నుంచి 17వరకు మండల స్థాయి..
- 22 నుంచి 24 వరకు జిల్లా స్థాయి పోటీలు
- షెడ్యూల్ విడుదల చేసిన జిల్లా యంత్రాంగం
- జిల్లా స్థాయి విజేతలకు రాష్ట్ర స్థాయిలో అవకాశం

గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభ వెలికితీయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే గ్రామాల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం తాజాగా సీఎం కంప్ నిర్వహణకు నిర్ణయించింది. ఇందులో భాగంగా వాలీబాల్, కబడ్డీ, ఫుట్‌బాల్, ఖోఖో తదితర ఆటలు ఆడించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఈనెల 15 నుంచి 24వరకు మండల, జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నది. రాష్ట్ర స్థాయిలో జిల్లా పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చేలా పోటీలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నది.

- మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే13, ప్రభాతవార్త

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సర్కార్ నడుం బిగించింది. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే ప్రతి గ్రామ పంచాయతీలో తెలంగాణ క్రీడా ప్రాంగణం పేరిట ఏర్పాటు చేసింది. వీటిని గ్రామాల్లో యువత ఇప్పటికే సద్వినియోగం చేసుకుంటున్నారు. నిత్యం ఉదయం, సాయంత్రం వేళలో కతసర్తు చేస్తూ వాలీబాల్, కబడ్డీలాంటి క్రీడలు ఆడుతున్నారు. సీఎం క్రీడా కప్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. గ్రామ స్థాయిలో మొదలుకొని రాష్ట్రస్థాయివరకు నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా మండల స్థాయిలో ఈ నెల 15 నుంచి 17వరకు, జిల్లా స్థాయి లో 22 నుంచి24 వరకుపోటీలను నిర్వహించేందుకు కలెక్టర్ రవి నాయక్ అధికారులను ఆదేశించారు. పోటీల్లో భాగంగా మండల స్థాయిలోఅథ్లెటిక్, ఫుట్‌బాల్, కబడ్డీ,ఖోఖో వాలీబాల్ విభాగాల్లోఉంటాయి.జిల్లాస్థాయిలో అథ్లెటిక్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో,వాలీబాల్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, హ్యాండ్‌బాల్, స్విమ్మింగ్, రెజ్లింగ్ తదితర విభాగాల్లో పోటీలు ఉండనున్నాయి.

పోటీల నిర్వహణకు కమిటీలు: మండల స్థాయిలో పోటీల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. ఎంపీపీ అధ్యక్షులుగా, జెడ్పీటీసీలు సభ్యులుగా, ఎంపీడీవో మెంబర్ కన్వీనర్‌గా, తాసిల్దార్, ఎంఈవో లేదా గజిటెడ్ హెడ్ మాస్టర్,ఎస్సై లేదామున్సిపల్ కమిషనర్ ఉన్నచోట మున్సిపల్ కమిషనర్, పీడీ,పీఈటీ సభ్యులుగా ఉంటారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా, ఎస్పీ వైస్ చైర్మన్‌గా, స్థానిక సంస్థల అడిషన్ కలెక్టర్ కో -వైస్ చైర్మన్‌గా ఉంటారు. జిల్లా యువజన క్రీడలు, సర్వీసుల శాఖ అధికారి కన్వీనర్‌గా జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు లేదా కార్యదర్శి, జిల్లా విద్యాధికారి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్ సభ్యులుగా వ్యవహరించనున్నారు.

క్రీడల శాఖ మంత్రి ప్రాతినిధ్యం: మహబూబ్‌నగర్ జిల్లా నుంచి రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నందునా జిల్లా, మండల స్థాయి అధికారులు అందరూ సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు.మండల స్థాయిలో పోటీలు నిర్వహించేందుకు స్థలాలను చూడాలని ఇప్పటికే కలెక్టర్ యంత్రాంగాన్ని ఆదేశించారు. జిల్లా స్థాయిలో సైతం ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి మండలం నుంచి అథ్లెటిక్‌లో 10,వాలీబాల్ 22,ఖోఖో 26,కబడ్డీ 22, ఫుట్‌బాల్ 17,మొత్తం97 మంది క్రీడాకారులనుజిల్లా స్థాయి పంపించనున్నారు. జిల్లా స్థాయిలో 22 నుంచి 24 వరకు రాష్ట్ర స్థాయిలో ఈ నెల 28 నుంచ 31వరకు సీఎం కప్ క్రీడా పోటీలు జరుగనున్నాయి.

ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తాం..

ఈ నెల 15నుంచి మండల స్థాయి, 22 నుంచి జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆదేశాలు వచ్చాయి. మండల, జిల్లా స్థాయిలో పోటీల నిర్వహణకు కమిటీలు వేశాం. జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఇతర మండల అధికారులు వారి రెగ్యులర్ విధులకు ఆటంకం కలగకుండా పోటీలు నిర్వహించాలి. పోటీలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నాం.

- సీఎం కప్ క్రీడల మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు, కలెక్టర్ జి రవినాయక్

గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- గ్రామాల అభివృద్ధికి 2 కోట్ల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే

మూసాపేట,మే 13 ప్రభాతవార్త: మూసాపేట మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి శనివారం 2 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఆయా గ్రామాల నాయకులకు మూసాపేట మండల కేంద్రంలోని రైతువేదిక దగ్గర ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీర్వాదంతో దేవరకద్ర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ముఖ్యమంత్రి ముందు చూపుతో ఒకనాడు ఎడారిగా ఉన్న ప్రాంతంలో 21 చెక్ డ్యాంలు నిర్మించుకున్నామని తెలిపారు. వాటితో పాటు ఇంకా కొత్తగా 9 మంజూరు చేసుకున్నామని వీటితో పాటు గణపురం కెనాల్ ద్వారా కందూరు పెద్దవాగు ఊకచెట్టు వాగులు పారించడంతో భూగర్భజలాలు పెరిగి ఈప్రాంతంలో సాగు పెరిగి సస్యశామలంగా మారిందన్నారు. గ్రామాలలో సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు దేవరకద్ర నియోజకవర్గానికి 15 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రులకు దేవరకద్ర నియోజకవర్గంలో నుండి ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి గువని కళావతి కొండయ్య, జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి జమీర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, రామాలయం ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

అభివృద్ధికి నోచుకోని రోడ్లు

- బహుజన సమాజ్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యం
- బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు బలిగెర రాజు,మాచర్ల ప్రకాష్

రోడ్డుపై ధర్నా చేస్తున్న బిఎస్పీ నాయకులు

గద్వాల ప్రతినిధి,మే 13 ప్రభాతవార్త: బలిగెర నుండి మిట్టదొడ్డి రోడ్డు సరిగ్గా లేక ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. నాయకులు రోడ్డుపై ప్రయాణం చేస్తున్నారు కానీ చూసినా పట్టించుకోవడం లేదు. అందుకని బీఎస్పీ నాయకులు ఆ ప్రాంతాలను పరిశీలించి రోడ్డుపై బైఠాయించి రోడ్డు వేసేదాకా మా ఉద్యమాన్ని ఆపేది లేదని వారు ధర్నా చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గం అధ్యక్షులు బలిగెరా ఎస్. రాజు, గద్వాల జిల్లా ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పాలకులు మా వలన ఓట్లు వేయించుకుంటూ గెలుస్తూ పట్టించుకోవడం లేదు. రోడ్లు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పాలకులకు సోయి లేదన్నారు.ఈ రోడ్లు వేయకపోతే బిఎస్పీ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుందనిహెచ్చరించారు. వెంటనే పాలకులు దిగివచ్చి రోడ్లను పరిశీలించి ప్రజలకు సౌకర్యం ఉండేలా చేయాలని, ఆసుపత్రికి, చదువుకోవడానికి పిల్లలకు బస్సు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలియజేశారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపనోత్సవాలు

బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 13 ప్రభాతవార్త: గ్రామాలు, మండల కేంద్రాల్లో బొడ్రాయిప్రతిష్టాపన ఉత్సవాలువైభవంగా జరుగుతున్నాయి. మిడ్జిల్ మండలం వాడ్యాల గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగారాజాపూర్ మండలం రాయపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం శ్రీకోటమైసమ్మ అమ్మవారికి పోతురాజువిగ్రహాలకుగ్రామస్తులలోకలిసిప్రత్యేక పూజలు నిర్వహించారు.

జీలుగ విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే: జడ్చర్ల మండల కేంద్రంలోని అగ్రోరైతు సేవా కేంద్రం 2లో జీలుగ విత్తనాలను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు.తెలంగాణ ప్రభుత్వం సబ్సిడిపై విత్తనాలు అందజేస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ మన్నె గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, ఇమ్ము, శ్రీకాంత్, టైగర్ నరసింహులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల విజయోత్సవ సంబరాలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సంబురాలు నిర్వహించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 13 ప్రభాతవార్త: నిరంకుశ పాలన ఓడింది... ప్రజాస్వామ్యం గెలుపొందిందని డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్జం రవి పేర్కొన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందిన శుభ సందర్భంగా ముందుగా కర్ణాటక ప్రజానీకానికి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న తీరును నిరంకుశ పాలనను దేశ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లో బీజేపీని ఓడించి కాంగ్రెస్ పార్టీని ఢిల్లీ కోటపై జెండా ఎగురవేసే విధంగా దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారని, కర్ణాటకలో ప్రారంభమైన కాంగ్రెస్ గెలుపు అన్ని రాష్ట్రాల్లో సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.రాబోవు రోజుల్లో బీఆర్ఎస్, బీజేపీని రాష్ట్ర ప్రజలు ఓడించి ఇక్కడ కూడా ఇదే తీర్పుతో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తారని నమ్మూతూ రాబోయే తెలంగాణలో ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకొని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడాలన్నారు. అనంతరం ప్రధాన కూడలిలో బాణసంచాలు కాల్చి స్వీట్లు తినిపించుకొని సంబురాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండు, కోటయ్య, లక్ష్మయ్య, నిజామొద్దిన్; సురేంద్ర, సుల్తాన్‌తో పాటు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిలో...

కర్ణాటక ప్రజల తీర్పు మతత్వ పార్టీకి చెంప పెట్టు: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి...కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధిక సీట్లు సాధించి గవర్నమెంట్‌ను ఏర్పాటు చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో భైక్ ర్యాలీ నిర్వహించి మహబూబ్‌నగర్ చౌరస్తాలో బాణసంచాలు పేల్చి స్వీట్లు పంచి పెటుకొని సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ముందుగా ఇంత గొప్ప విజయాన్ని కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన అక్కడి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెట్టి ఎక్కడ ఎన్నికలు వచ్చిన అక్కడ గెలువాలనే బాటను ఎంచుకున్న బీజేపీ ప్రభుత్వానికి ఈ విజయం చెంప పెట్టులాంటిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులుశ్రీకాంత్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, రాహుల్, పాండు, జంగయ్య, అనిల్‌గౌడ్, బాలరాజు, గోపాల్, లింగమయ్య, సైదులు తదితరులు ఉన్నారు.

వెల్దండలో సంబురాలు నిర్వహించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

కల్వకుర్తిలో సంబురాలు నిర్వహించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

వెల్దండలో: కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వెల్దండ మండల కేంద్రంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై మం డల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణ సంచా పేల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు బీజేపీ పార్టీకి చెంప పెట్టు లాంటిదని, రాబోవు రోజుల్లో అన్ని వివిధ రాష్ట్రాల్లో నిర్వహించే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం కైవసం చేసుకోవడంతో పాటు ప్రధాని పీఠాన్ని కూడా కైవసం చేసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పర్వత్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, టి.శేఖర్, పుల్లయ్య, జోగయ్య, మధుసూదన్‌రెడ్డి,హమీద్, శ్రీనివాస్‌యాదవ్, ఎర్రశ్రీను,రమేష్, నిరంజన్ గౌడ్,భరత్, తిరుపతిగౌడ్, దశరథ్‌నాయక్,ఈశ్వర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

గణప సముద్రం రిజర్వాయర్‌పై

రైతుల అభిప్రాయమే తుది నిర్ణయం

రైతులకు అండగా ఉంటాం : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి

రైతులతో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

భిల్లాఘనపూర్,మే13 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని స్థానిక రైతువేదికలో శనివారం గణపసముద్రం రిజర్వాయర్ ముందపు బాధితులు సమావేశంలో పాల్గొన్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి భూమి కోల్పోతున్న రైతులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ గణపసముద్రం రిజర్వాయర్ పనులు రైతుల సంపూర్ణ మద్దతు వారి అభిప్రాయం మేరకే ఈ రిజర్వాయర్‌కు ప్రభుత్వం జిఓను విడుదల చేసిందని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నరు. కొంత మంది సంబంధం లేకున్నా రాజకీయ ఉన్నతి కోసం రైతులకు మాయమాటలు చెప్పి లేనిపోని అనుమానాలకు తావిస్తున్నారన్నారు. చెరువు కట్ట పనులు సజావుగా సాగుతాయని భూములు కోల్పోతున్న వారికి ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని మెజార్టీ రైతులు గణపసముద్రం రిజర్వాయర్‌ను స్వాగతిస్తున్నారన్నారు. మరోసారి రైతుల అభిప్రాయం తీసుకుని అత్యధిక రైతులు ఏకాభిప్రాయంతోనే రిజర్వాయర్ పనులు ప్రభుత్వం చేపడుతుందన్నారు. త్వరలో రెండు వారాల్లో మరోసారి రైతులు ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డిఈ సత్యనారాయణ, ఎంపిపి కృష్ణనాయక్, జడ్పీటిసి సామ్యానాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, సింగిల్‌విండో మండల అధ్యక్షులు మురళీధర్,సర్పంచ్ క్యామ వెంకటరమణ, క్యామ రాజు, ఇరిగేషన్ అధికారులు,రైతులు సంతోష్, సింగోటం బాలిరెడ్డి, వెంకట్రాంరెడ్డి, చెన్నయ్య, ఆగరం గోపాల్, రాములు, బాలరాజు పాల్గొన్నారు.

ఎస్పీ ఆదేశాల మేరకు వీక్లీ పరేడ్

వీక్లీ పరేడ్ నిర్వహిస్తున్న దృశ్యం

నారాయణపేట ప్రతినిధి,మే 13 ప్రభాతవార్త: జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు, నారాయణపేట సర్కిల్ స్టాఫ్, జిల్లాలోని పోలీసులకు సర్కిల్ ఆఫీసులలో ఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు వీక్లీపరేడ్ నిర్వహించారు. జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు అడిషనల్ ఎస్పీ (డిఎఆర్) కె.నాగేంద్రుడు హాజరై సిబ్బంది చేసిన పరేడ్‌ను ఫుట్‌డ్రిల్, వెపన్ డ్రిల్ ప్రదర్శనను పరిశీలించి పరేడ్‌పై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రతి ఒక్కరి యూనిఫామ్ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండా లని, అలాగే పోలీసులు విధులు నిర్వర్తించే సమయంలో మంచి క్రమశిక్షణ, సమయపాలన కలిగి ఉండాలని సూచించారు. పరేడ్‌కు సంబంధించిన ఫొటోలను,డిటైట్స్‌ను టిఎస్ కాప్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. ఈసందర్భంగా అదనపు ఎస్పీ (డిఎఆర్) నాగేంద్రుడు మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతా యతమైనదని మారుతున్న పరిస్థితుల క్రమంలో పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల హక్కులను కాపా డుతూనే పోలీస్ శాఖ ప్రతిష్ట, ప్రజల్లో పోలీసుల పట్ల ఉన్న గౌరవం దిగజారకుండా చూడాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బందిపై ఉందని తెలిపారు. పోలీసులకు వీక్లీ పరేడ్ నిర్వహించడం వల్ల మంచి క్రమశిక్షణ, శారీరకంగా, మాన సికంగా ధృఢంగా ఉంటారని ప్రతిరోజు తాను నిర్వహించే విధుల గురించి మననం చేసుకోవడం జరుగుతుందని ఫిజిక ల్ ఫిట్‌నెస్‌తో పాటు సమయం దొరికినప్పుడు సిబ్బంది, అధికారులు వ్యాయామం చేయడంఅనేది చాలా ముఖ్యమని మంచి శక్తిసా మర్థ్యాలతో అనారోగ్యానికి గురి కాకుండా వధులు నిర్వర్తించడానికి మంచి అవకాశం ఉంటుందని ఫిట్‌నెస్ అనునిత్యం కాపాడుకోవాలన్నారు.పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు డేవిడ్, విజయ్‌కుమార్,కృష్ణయ్య, ఆర్ఎస్ఐ ఇందిర, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



పాలమూరు జిల్లాలో పెండ్లిసందడి

- జిల్లాలో మోగుతున్న కళ్యాణవీణ
- జోరుగా వివాహాలు

దేవరకద్ర మండలం గోపన్‌పల్లిలో జరిగిన వివాహం(ఫైల్)

దేవరకద్ర,మే 13 ప్రభాతవార్త: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కళ్యాణఘడియలు ప్రారంభం కావడంతో జోరుగా వివాహాలు జరుగుతున్నాయి.దీంతో కళ్యాణవీణ మోగుతూనే ఉంది.జిల్లా వ్యాప్తంగా పెళ్ళి సందడి నెలకొంది. జూన్ 11 వరకు ఈ దివ్య ముహూర్తాలు ఉన్నాయి.ఈ నెలలో దాదాపు 28 మంచి రోజులు ఉన్నాయని పురోహితులు చేబుతున్నారు. గురు మూఢం కారణంగా ఎప్రిల్ నెలలో పెళ్ళిళ్ళకు శుభమూహూర్తాలు లేకుండా పోయాయి.ఈ క్రమంలో ఈ నెలలో మంచి ముహూర్తాలు ఉండటంతో భాజాభజంత్రీలు మోగతున్నాయి. దీంతో ప్రతి ఒక్కరూ పెళ్ళిళ్లు, పుట్టుపంచె, చీరలు, గృహప్రవేశాలు,పుట్టు వెంట్రుకలు తీయడం తదితర శుభకార్యాలు నిర్వహించుకొంటున్నారు.దీంతో వివిధ దుకాణాలు జనాలతో కిటకిటలాడుతున్నాయి.ఇదివరకే కళ్యాణమండపాలు బుక్ అయ్యాయి. పురోహితులు,ఫోటోగ్రాఫర్లు, కేటరింగ్, డెకరేషన్,బ్యూటిపార్లర్,ట్రావెల్స్,నూతన వస్త్రాలు కుట్టేందుకు టైలర్స్,బ్యాండ్,సన్నాయి మేళాల నిర్వహకులకు గిరాకి పెరిగింది.దీంతో వారికి ఉపాధి దొరికింది.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కళ్యాణఘడియలు ప్రారంభం కావడంతో ఆయా ప్రాంతాలలోని ఫంక్షన్‌హాల్లు,కళ్యాణమండపాలు బుకింగ్ అయ్యాయి.జిల్లా వ్యాప్తంగా దాదాపు వెయ్యికిపైగా ఫంక్షన్‌హాల్లు,కళ్యాణమండపాలు ఉన్నాయి.అయితే ఇవన్ని బుక్ అయినట్లు వాటి నిర్వహకులు చెబుతున్నారు.చిన్న పెండ్లి మండపాలకు అద్దె వేలల్లో ఉంటే,ఫంక్షన్‌హాళ్ళకు,ఏసి ఫంక్షన్‌హాళ్ళకు ధర లక్షల్లో పలుకుతుంది.అలాగే పెళ్ళిళ్లలో భోజనాలది పెద్ద సమస్య,అయితే వివాహ విందులలో రకరకాల వంటకాలు,భిన్న రుచులు అందించేలా పెళ్ళిళ్ళ నిర్వహకులు ప్రణాళికలను రూపొందించుకొంటున్నారు.ఫంక్షన్‌హాల్లు,మండపాల అలంకరణ సినిమా సెట్టింగ్‌లను తలపించేలా అలంకరిస్తున్నారు.దీనికి లక్షల్లో కూడ ఖర్చుపెట్టడానికి వెనుకాడటం లేదు.అలాగే శుభకార్యాలను లైవ్ ప్రోగ్రాం చేసేందుకు చాలా మంది ఇష్టపడుతున్నారు.హైద్రాబాద్,కర్నూల్ తదితర ప్రాంతాల నుండి వివిధ రకాల పూలను తెప్పించి డెకరేషన్ చేస్తున్నారు. ఇదివరకే వస్త్రాలు,బంగారు ఆభరణాల కొనుగోళ్ళతో ఆయా మార్కెట్లు సందడిగా కనిపిస్తున్నాయి.

మంచి మూహూర్తాలు: ఈ నెలతో పాటు వచ్చేనెల 11 వరకు దివ్యమైన ముహూర్తాలు ఉనట్లు వేదపండితులు చెబుతున్నారు. ఈ నెలలో 21,26,27,28,30,31,జూన్‌లో 1,3,7,8,9,10,11 తేదీలలో ముహూర్తాలు ఉన్నాయి.మళ్ళీ జూన్ 19 నుంచి ఆషాడ మాసం మొదలై జులై మొత్తం అధిక శ్రావణం కావడంతో ఆగస్టు 18 వరకు ముహూర్తాలు లేవు.తిరిగి ఆగస్టు 19న మంచి రోజులు ప్రారంభమై డిసెంబరు 31 వరకు ఉన్నాయి.దీ ంతో ఆయా తేదీలలో వివహాలు,వివిధ శుభకార్యాలు నిర వ్హించుకోవడానికి సన్నాహాలు చేస్తున్నారు.

సోమవారం నాటి ప్రజావాణి రద్దు

- నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట ప్రతినిధి, మే 13 ప్రభాతవార్త : సోమవారం నిర్వహించే ప్రజావాణి అనివార్య కారణాల వల్ల ఈ సోమవారం 15 నాటి ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఫిర్యాదులు ఇవ్వడానికి ఎవరు రావద్దని తెలిపారు.

పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే

ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్,మే 13 ప్రభాతవార్త: ఎస్ఎస్‌సి 2023 పదవ తరగతిలో విడుదలైన ఫలితాలలో అక్షర ఉన్నత పాఠశాల మక్తల్ పట్టణంలో విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి, పట్టణ స్థాయిలో అద్భుతమైన ఫలితాలలో ప్రథమ స్థాయిలో నిలిచారు. స్కూల్ టాపర్లుగా శ్రీనిధి జోషి 10/10 జిపిఎ, నవదీప్ 9.8 జిపిఒ, ఈక్షణ సాగర్ 9.7, జయన్ 9.5, నవీన్ 9.5 సాధించిన విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సన్మానించి అభినందించారు. కార్యక్రమంలోపాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, ధర్మరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమ్మను మించిన దైవమున్నదా..!

▸▸నేడే మదర్స్‌డే

తల్లి ఆశీర్వాదం తీసుకుంటున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి (ఫైల్)

దేవరకద్ర,మే 13 ప్రభాతవార్త : అమ్మను మించిన దైవమున్నదా... ఆత్మను మించి అర్థముననదా అని ఓ కవి రాసినట్లు తల్లి ప్రేమ ఆజరామరం నవమోసాలు మోసి కనిపెంచిన మన పిల్లల్ని కంటికి పాపలా పెంచడానికి ఆ తల్లి పడే తాపత్రయం అంతా ఇంతా కాదు. ఇది జగమే పలికే శాశ్వత సత్యం. మనుషులైనా, పశు పక్షాదులైన తల్లి ప్రేమ ఒక్కటే. ఏ ప్రేమ కూడా తల్లి ప్రేమకు సాటిరాదు. తన పిల్లలు ఎంత ఎదిగితే ఆ తల్లి అంత సంబర పడుతుంది. తన జీవితానికి ఇక సార్థకత చేరినట్లేనని భావిస్తుంది. అందుకే జన్మనిచ్చిన తల్లిని ఎప్పుడు మాతృమూర్తిని కడదాకా చెంతనే ఉండి సేవచేసే భాగ్యం కల్పించాలని ఆ దేవుని కోరుకోవాలి. తాను కడుపునిండా తినకున్నా తమ పిల్లలు తిని హాయిగా చల్లగా ఉండాలని దీవించే ఆ మాతృమూర్తి దినోత్సవాన్ని ప్రతి ఏడాది మే 14న మదర్స్ డే పేరుతో జరుపుకుంటారు.

ఊరివేసుకొని వ్యక్తి మృతి

వెల్దండ, మే 13 ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామానికి చెందిన సామ సాలయ్య (28) తన ఇంట్లో ఎవ్వరు లేని శుక్రవారం సాయంత్రం ఊరి వేసుకొని మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని పలువురు నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ మోతిలాల్ నాయక్, నాయకులు టి.శేఖర్, బక్యనాయక్, పత్యనాయక్, రామచంద్రయ్య, సామ వెంకటయ్య, చందునాయక్, చెన్నయ్య, సాయిలు, చాంద్‌పాషతో పాటు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సంబరాలు

సంబరాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మక్తల్,మే 13 ప్రభాతవార్త : కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో అధికారాన్ని కైవసం చేసుకోవడంతో నారాయణపేట జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మండల కేంద్రాలలో గ్రామాలలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఒకరి కొకరు స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మక్తల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు, జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి నేతృత్వంలో ఘనంగా కర్ణాటక కాంగ్రెస్ ఫలితాలపై విజయ సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా కర్ణాటక రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఫలితాలపై జిల్లా అధ్యక్షులు శ్రీహరి, పోలీస్ చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ రాహుల్‌గాంధి చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా యావత్ భారతదేశం ఐక్యత కోసం జాతి అభ్యున్నతి కోసం తన పాదయాత్ర ద్వారా నఫ్రత్ జోడో భార్ జోడో నినాదంతో ప్రజల ద్వారా విశేష స్పందన పొందడం జరిగిందన్నారు. మల్లికార్జున ఖర్గే అచల భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు బాధ్యతలు చేపట్టిన తర్వాత హిమాచల్ ప్రదేశ్, తన సొంత రాష్ట్రమైన కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ కొనసాగుతుందని, ఇదే విజయంతో రానున్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. రాహుల్‌గాంధి చేపట్టిన భారత్ జోడోయాత్ర భవిష్యత్తులో దేశ వ్యాప్తంగా భారత్ విజయయాత్రగా కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిస్తూ ప్రతి కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో అధికారంలోకి రావడం కొరకు పని చేయాలని కార్యకర్తలను ఉద్దేశిస్తూ అన్నారు. కార్యక్రమంలో బి. నరసింహులు, బి. గణేష్‌కుమార్, చెన్నయ్యసాగర్, ఎ.రవికుమార్, మ్యాదరి శ్రీనివాసులు,పెద్దింటి మల్లేష్, శరణప్ప, శ్రీనివాస్‌రెడ్డి, వివేక్‌వర్ధన్‌రెడ్డి, మహ్మద్ నూరుద్దిన్, మహ్మద్ ఫయాజ్, గుంతలి రవికుమార్, గోవర్ధన్, బహదూర్, భూత్పూర్ చెన్నయ్యగౌడ్, అబ్దుల్ రహమాన్, గొల్లపల్లి సూర్యకుమార్, టేకులపల్లి కృష్ణయ్య, పాతర్చెడ్ మహేష్, శ్రీనివాసులు,రాజేందర్, సత్యారం రవికుమార్, ఓబులేష్, వేణుగౌడ్, నరేష్, బాలు,నర్సింలు, ఆర్ఎంపి డా.ఆనంద్, పులిమామిడి రఘు, నజీర్ అహ్మద్, కురుమన్న, మక్తల్ నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పటాకులు కాల్చి సంబరాలు చేసుకుంటున్న పార్టీ శ్రేణులు

నీటితో కళకళలాడుతున్న బండర్‌పల్లి చెక్‌డ్యాం

- ▸▸నిండు వేసవిలో సైతం కనుచూపు మేర నీరు
- ▸▸వృథానీటికి పడిన అడ్డుకట్ట
- ▸▸నెరవేరిన ఎమ్మెల్యే ఆల లక్ష్యం
- ▸▸వాగుపరిసరాలలో పెరిగిన భూగర్భజలాలు

నీటితో కలకలలాడుతున్న బండర్‌పల్లి చెక్‌డ్యాం

దేవరకద్ర మే 13 ప్రభాతవార్త: బండర్‌పల్లి చెక్‌డ్యాం ప్రస్తుతం నీటితో కళకళలాడుతుంది. దీంతో బండర్‌పల్లి చెక్‌డ్యాంకు నిండు వేసవిలో సైతం జలకళ సంతరించుకొంది. చెక్‌డ్యాంలలో ఎక్కడ చూసిన కనుచూపుమేర నీరే కనిపిస్తుంది. ఈ చెక్‌డ్యాం ఏర్పాటుతో వృధానీటికి అడ్డుకట్ట పడినట్లైంది. గతంలో ఈ వాగుపై చెక్‌డ్యాం నిర్మించక పోవడంతో ప్రతి ఏడాది వర్షాకాలంలో నీరంతా వృదాగా పోయేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. గత వర్షాకాలంలో నిల్వఅయిన నీరు కొంతమేర ఉంది. అయితే మళ్ళీ వర్షాలు కురవడంతో చెక్‌డ్యాం పూర్తి స్థాయిలో నీటితో నిండి పోయింది. ఎక్కడికక్కడే పడ్డ ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలన్న ఉద్దేశ్యంతో పెద్ద ఎత్తున ఆయా వాగులపై వృధానీటికి అడ్డుకట్ట వేయడానికి కొన్న కోట్ల రూపాయల నిధులతో చెక్‌డ్యాంలను నిర్మించారు. పర్యావసానంగా బండర్‌పల్లి వద్ద నిర్మించిన చెక్‌డ్యాం నీటితో నిండి నిండు కుండను తలపిస్తుంది. దీంతో వాగు పరిసర గ్రామాలలో భూగర్భజలాలు పెరుగడానికి ఆస్కార మేర్పడింది. దేవరకద్రమండలంలోనికోయిల్‌సాగర్ వాగుపై బండర్‌పల్లి, గూరకొండ, పెద్దరాజమూర్, గుడిబండ వద్ద చెక్‌డ్యాంలను నిర్మించారు.

నెరవేరిన ఎమ్మెల్యే ఆల లక్ష్యం: వృధానీటికి అడ్డుకట్ట వేయాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి వచ్చిన ఆలోచన కార్యరూపం దాల్చింది. అందులో భాగంగానే బండర్‌పల్లి వాగుపై చెక్‌డ్యాం నిర్మించారు. వాగులలో నీరు వృధాకాకూడదని ఎమ్మెల్యే ఆల ప్రభుత్వం, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేల సహకారంతో ఆయా వాగులపై చెక్‌డ్యాంలను నిర్మించాలని నిర్ణయించారు. దీంతో బండర్‌పల్లితో పాటు ఆయా వాగులపై చెక్‌డ్యాంల నిర్మాణాలకు కావలసిన నిధులను మంజూరు చేయించుకొన్నారు. అంతే చెక్‌డ్యాంల నిర్మాణాలు చకచకా జరిగిపోయాయి. ఆయా చెక్‌డ్యాంలను ప్రారంభోత్సవాలు కూడ జరిగిపోయాయి. దీనికి ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు బాగా సహకరించారు. తాను అనుకొన్న లక్ష్యం నెరవేరడంతో ఎమ్మెల్యే ఆల ఆనందం వ్యక్త పరుస్తున్నారు. చెక్‌డ్యాంలు నిర్మించిన గ్రామాల రైతులు, ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు.

ప్రభుత్వం సహకారంతో పనులు త్వరగా పూర్తి

ప్రభుత్వం సహకారంతో ఆయా ప్రాంతాలలో నిర్మించే చెక్‌డ్యాంల నిర్మాణపనులు త్వరగా పూర్తి కావడానికి ఆస్కార మేర్పడింది. ఇది చాలా సంతోషకరమైన విషయం. నియోజకవర్గంలోని రైతాంగానికి పుష్కలంగా సాగునీటిని అందించే క్రమంలో వచ్చిన ఈ ఆలోచనకు శ్రీకారం చుట్టి ఈ విషయంలో సఫలీకృ తమయ్యాము. ముఖ్యమంత్రి కేసిఆర్, కేటీఆర్‌ల వద్ద ఉన్న చొరవ, జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రులతో ఉన్నసాన్నిహిత్యం కారణంగా ఈ విషయంలో విజయం సాదించాం. ఇది అందరి విజయంగా భావిస్తున్నా. ఇందులో అధికారుల చొరవ కూడ ఉంది. ప్రజలు సహకరించాలే గాని ఏ పనైన సాదించితీరుతాన్న ధైర్యం నాలో ఉంది. చెక్‌డ్యాంల నిర్మాణపనులకు అడిగిన వెంటనే నిధులను మంజూరు చేయడంతో నియోజకవర్గం ప్రజల తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

-ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం

కాంగ్రెస్ నాయకుల విజయోత్సవ సంబరాలు

దేవరకద్రలో బాణాసంచా కాల్చుతున్న కాంగ్రెస్ నాయకులు

సంబరాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

నవాబ్‌పేట, మే 13 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండల కేంద్రంలో కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవి సూచన మేరకు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణాసంచాలు కాల్చి భారీ ఎత్తున సంబరాలు చేసుకున్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మత్స్యకారుల సెక్రెటరీ కోట్ల రాజేష్, జిల్లా మైనార్టీ సెల్‌జనరల్ సెక్రెటరీ షబ్బీర్‌అలీ, మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు రమేష్‌గౌడ్, మత్స్య శాఖ మండల అధ్యక్షులు శ్రీహరి, ఎన్ఎస్‌యుఐ జిల్లా సెక్రెటరీ మణికంఠ, శక్తి హ్యాప్ అధ్యక్షుడు ముష్టిశ్రీను, నరసింహులు,లక్ష్మణ్, చందు,మరకంటి నరసింహులు, బంకశ్రీను, కృష్ణ, సత్యం,కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

యన్మన్‌గండ్లలో:పక్క రాష్ట్రం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో యన్మన్‌గండ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు స్వీట్లు పంచి టపాకాయలు, బాణాసంచాలు కాల్చి సంబరాలు నిర్వహించారు. అలాగే అనంతరం తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎప్పుడు ఎన్నికల జరిగినా సేమ్ రిజల్ట్ రిపీట్ అవుతుందని కార్యకర్తలలో నమ్మకాన్ని కలిగించడం అందుకు అందరు సానుకూలంగా స్పందించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సంబరాల్లో జడ్చర్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మీనాక్షి, నవాబ్‌పేట మండలం కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు హమీద్ మహేక్, యన్మన్‌గండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోస్గి రాజు, వార్డు మెంబర్ జమ్ముబాయి, వార్డు మెంబర్ నర్సింలు, యూత్ లీడర్ జమ్ము,వాహిద్, సోహెల్, కొనింటి శ్రీనివాసులు,రామస్వామి, అంజి, రాజు, నందు పాల్గొన్నారు.

ఇటిక్యాల, మే 13 ప్రభాతవార్త: కర్ణాటక రాష్ట్రంలో మే 10వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శనివారం ఓట్ల లెక్కింపు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ 136 స్థానాలలో విజయం సాధించి భారీ మెజార్టీతో గెలుపొందింది. దీంతో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంతో శనివారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి సర్పంచ్ రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకుని స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి సర్పంచ్ రవి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో బిజెపి 40 శాతం కమిషన్ల ప్రభుత్వాన్ని ఇంటికి పంపారని తెలంగాణ రాష్ట్రంలో మరో 6 నెలల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, మంద జగన్నాథం, వెంకటేష్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్‌కుమార్, ఆయాగ్రామాలకాంగ్రెస్‌కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరకద్ర,మే 13 ప్రభాతవార్త: దేవరకద్రలో కాంగ్రేస్ పార్టీ శనివారం విజయోత్సవ సంబరాలు నిర్వహించింది. కర్ణాటకలో కాంగ్రేస్ పార్టీ విజయ దుందుబి మోగించడంతో ఆ పార్టీ ఈ సంబరాలను నిర్వహించింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు స్థానిక పాత బస్టాండు వరకు ఈ విజయోత్సవర్యాలి నిర్వహించారు. పార్టీ జెండాలను చేతపట్టుకొని నినాదాలిచ్చారు. అనంతరం పెద్దఎత్తున బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి టీపీసీసీ రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షుడు రాజమూరి శ్రీనివాసులు ప్రసంగిస్తూ కాంగ్రేస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడా యాత్ర ఈ విజయానికి ఎంతగానో దోహదపడిందన్నారు. తెలంగాణలో కూడ వచ్చే ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ విజయబావుటా ఎగురవేస్తుందని ఆయన ధీమా వ్యక్తపరిచారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న చెదలను ప్రాలదోలడంలో కర్ణాటక ప్రజలు మొదటి అడుగు వేశారన్నారు. ఇక రెండవ అడుగు తెలంగాణలోనే అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందూగౌడ్, సత్యనారాయణగౌడ్, గోవర్ధన్, అర్జున్‌చారి, చారి,వెంకటేశ్, బాల్‌రాజ్,రఘు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

● విజయోత్సవ సంబరాలలో శివకుమార్‌రెడ్డి

సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నేతలు

కోయిల్‌కొండ,మే 13 ప్రభాతవార్త: కర్ణాటక రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పార్టీలను మట్టి కరిపించి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ రావడంతో కోయిల్‌కొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. బాణాసంచా పేలుస్తూ, నృత్యాలు చేస్తూ, మిఠాయిలు తినిపిస్తూ సంబరాలను జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ సంబరాలకు నారాయణపేట నియోజకవర్గం ఇంఛార్జి కుంభం శివకుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కర్ణాటక మాదిరిగినే తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పార్టీలకు ప్రజలు చరమగీతం పాడడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికార బిఆర్ఎస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి ప్రజావ్యతిరేక పాలన నిర్వహిస్తుందని ఈ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపే రోజులు దగ్గర పడ్డాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి వై. మహెందర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వై. విద్యాసాగర్‌గౌడ్, ఎంపిటిసి రోజా జగన్‌గౌడ్, మాజీ సర్పంచ్ జి. రవిందర్, మాజీ ఎంపిటిసి బండి యాదవకుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు వై. నరెందర్ గౌడ్, వేముల రాములుగౌడ్, రవినాయక్, మాజీ సర్పంచ్ తౌరియా నాయక్, షకీల్, జి.మనోజ్‌కుమార్, విక్రమ్, మాజీ ఉపసర్పంచ్ గులాం దస్తగిరి,గౌస్, జి.ఆనంద్, కావలి కిష్టప్ప, జమాల్‌పూర్ మాజీ సర్పంచ్ నరేష్, నక్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ఉత్తమ ర్యాంకులు సాధించిన విశ్వవికాస్ కళాశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 13 ప్రభాతవార్త: విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చదువుతోనే అన్ని సాధ్యమవుతాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. జడ్చర్ల పట్టణంలోని విశ్వవికాస్ కళాశాలలోరాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన పి. చందన (465), పి.మాణిక్య(463)తో పాటు జిల్లాస్థాయిలో ప్రథమ ర్యాంకులు, టౌన్ టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ఎమ్మెల్యే జడ్చర్లలోని క్యాంపు కార్యాలయంలో అభినందించారు. జడ్చర్ల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం పట్టణానికే గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌ఛైర్మన్‌కొడుగల్ యాదయ్య,కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి, నాయకులు ఇమ్ము,నాగిరెడ్డి,సాయి,విశ్వవికాస్,కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

ఇది ప్రజాస్వామిక విజయం : మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్‌లో సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 13 ప్రభాతవార్త: కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేయడంపై జిల్లాలో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. పటాకులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టి ర్యాలీ నిర్వహించారు. మహబూబ్‌నగర్, భూత్పూర్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు జి.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కర్ణాటకలో గెలుపు ప్రజాస్వామ్య విజయం అని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో వచ్చిన ఫలితాలే రేపు దేశవ్యాప్తంగా రానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో మహబూబ్‌నగర్ జిల్లాలోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు.

దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

దేవరకద్ర,మే 13 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు శుక్రవారం 564 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2075 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1439 ధర పలికింది. అలాగే 84 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1459 ధర పలికింది. అలాగే అతితక్కువగా రూ.1402 ధర పలికినట్లు మార్కెట్‌అధికారులు తెలిపారు.

ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానానికి విరాళం

విరాళం అందజేస్తున్న వడ్ల లక్ష్మీనరసింహ్మచారి దంపతులు

దేవరకద్ర,మే 13 ప్రభాతవార్త: దేవరకద్ర రైలే స్టేషన్ వాడలో నూతనంగా పునర్నిర్మాణం చేస్తున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం నిర్మాణానికి స్థానికుడైన వడ్ల లక్ష్మీనరసింహ్మచారి.అరుణ దంపతులు శనివారం రూ.5 వేల16 రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ దేవస్థానం నిర్మాణానికి గత కొన్ని రోజులుగా చాలామంది విరాళాలను అందజేస్తున్నారు. అందులో భాగంగానే కూరగాయల ఆనంద్ ఈ విరాళాన్ని దేవస్థానం నిర్వహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ వాడ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

వెల్దండ, మే 13 ప్రభాతవార్త: వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామ పంచాయతీలోని చల్లపల్లి గ్రామానికి చెందిన పకాడి కళమ్మ గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని శనివారం మాజీ ఎంపీపీ జయప్రకాష్ పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు జలేందర్, జగదీశ్వర్,రామస్వామి, శేఖర్, శ్రీనుయాదవ్, జగన్, బస్వరాజ్, అంజయ్య, పరమేష్ తదితరులు ఉన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్‌కు ఘన సన్మానం

వెల్దండ, మే 13 ప్రభాతవార్త: టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ముదిరాజ్ మహాసభ మాజీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అమ్రాబాద్ మండలానికి వెళ్తున్న క్రమంలో జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ముదిరాజ్ సంఘం నాయకులు కాసాని జ్ఞానేశ్వర్‌కు స్వాగతం పలికి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ముదిరాజ్ సంఘం నాయకులు పుట్ట శేఖర్, లింగం ముదిరాజ్, బాదేపల్లి మల్లేష్, శంకర్, శ్రీనివాస్, దేవేందర్, శివ, శేఖర్, గణేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

ఆదాని సంపదపై మోదీ స్పందించాలి

- దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు దారాదత్తం
- బిజెపికో హటావో దేశ్‌కో బచావ్ ఇంటింటికి సిపిఐ ప్రజా పోరుయాత్ర
- సిపిఐ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు

ధరూర్,మే 13 ప్రభాతవార్త: మండల పరిధిలోని మన్నపురం, గుడ్డెందొడ్డి, మాల్‌దొడ్డి తదితర గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలతో మాట్లాడారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు మాట్లాడుతూ ఆదాని సంపద ఎల్ఐసి, బ్యాంక్ షేర్లు మాయాజాలంపై మోదీ స్పందించాలని డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే నల్లధనాన్ని తీసుకువచ్చి పేదల అకౌంట్‌లో వేస్తామని చెప్పిన మొదటి వాగ్దానాన్ని బిజెపి అమలు చేయలేకపోయిందని భారతదేశాన్ని ఆదాని, అంబాని లాంటి కార్పోరేట్ శక్తులకు దేశ సంపదనంతా అప్పగిస్తున్న బిజెపిని తరిమికొట్టాలని దేశాన్ని, దేశ సంపదకు మూల కారణంగా ఉన్న ప్రభుత్వం రంగ సంస్థలన్నింటిని చౌకధరలకు కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని ఆయన అన్నారు. విశాఖ ఉక్కు లాంటి జాతీయ సంపదను కారు చౌకగా అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని రైల్వే విమాన రవాణా సంస్థలు అన్నింటిని ఇప్పటికే తమ మిత్రులైన కార్పోరేట్ వ్యక్తులకు అమ్మేశారని ఆయన మండిపడ్డారు. ఒకవైపు దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తూనే మరోవైపు పేదలపై ధరలు భారం మోపుతున్నారని అన్నారు. 400లు ఉన్న వంటగ్యాస్ ధరను రూ. 1200 లకు పెంచారని రూ.50 ఉన్న పెట్రోల్ ధరలను రూ. 110లకు పెంచారని దీని మూలంగా నిత్యావసర ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ప్రజాసమస్యలు పట్టించుకోకుండా కేవలం ధనికులు, పెట్టుబడిదారులు కార్పోరేట్ శక్తులు వారికి ఊడిగం చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు

కార్యక్రమంలో సిపిఐ ధరూర్ మండల కార్యదర్శి కర్రెప్ప, వినోద్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చెన్నయ్య, వెంకటేష్, ఖాసిం, జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

రైతుల ధాన్యాన్ని కొనలేని చేతగాని ప్రభుత్వం

- పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్

అమరచింత, మే 13 ప్రభాతవార్త: రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న చేతగాని ప్రభుత్వానికి రైతులే బుద్ధి చెప్పాలని, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్ అన్నారు. రైతులు పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మస్తిపూర్ క్రాస్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోయారని వరిధా న్యంకొనుగోలు చేస్తామని ప్రభుత్వం కేంద్రాలు ఏర్పాటు చేసిన వరిధా న్యం కొనడం లేదని రైతులు వరి ధాన్యాన్ని రోడ్లపై వేసుకుని రైతులు పడిగాపులు కాస్తున్నారని తక్షణమే వరిధాన్యం కొను గోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేలు ఇవ్వాలని, రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రైతులు రోడ్లపై వేసుకున్న వరిధాన్యాన్ని పరిశీలించారు. రైతులు రోడ్లపై వేసుకున్న వరి ధాన్యాన్ని పరిశీలిం చారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో మస్తీపూర్ క్రాస్‌రోడ్డుపై రాస్తారోకో

రోడ్డుపై వరిధాన్యాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రైతులు అధైర్యపడకుండా ఉండాలని తెలంగాణ రాష్ట్రంలో రైతులు అధైర్యపడకుండా ఉండాలని తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ఆయన తెలిపారు. కార్య క్రమంలో జిల్లా కార్యదర్శి అయూబ్‌ఖాన్, మహిందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, లక్ష్మికాంత్‌రెడ్డి, విష్ణు,శ్యాం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన రేషన్ డీలర్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

మానవపాడు, మే 13 ప్రభాతవార్త: మండల పరిధిలో చండూరు గ్రామంలో శనివారం నూతన రేషన్ డీలర్ షాపును ఎమ్మెల్యే డా.విఎం అబ్రహాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన గ్రామ పంచాయతీరాజ్ చట్టాన్ని తెచ్చి గ్రామస్వరాజ్యంపై లోతైన అధ్యయనం చేసి నూతన చట్టాన్ని రూపొందించినారన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో మానవపాడు మండలంలోని చండూరు గ్రామంలో నూతన రేషన్ డీలర్ షాప్‌ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో అద్భుతమైన, గుణాత్మకమైన మార్పు రావాలని అభిప్రాయపడ్డారు. నూతన పంచాయతీరాజ్ చట్టం రూపకల్పన ద్వారా నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు చేసే దిశగా చిన్నచిన్న పల్లెలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రజలకు బాగా సేవలందించే విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ రూపొందించారన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అజయ్ సేవాదళం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నకిలీ విత్తనాలు పట్టుబడితే లైసెన్స్ రద్దు చేస్తాం

- రైతులు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ నరసింహ
- పత్తి ఉత్పత్తి కేంద్రాల్లో ఎస్పీ నరసింహ ఆకస్మిక తనిఖీ

రిజిస్టర్‌లను పరిశీలిస్తున్న ఎస్పీ నరసింహ, డిఎఓ వెంకటేష్

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 13 ప్రభాతవార్త: పత్తి ఉత్పత్తి కేంద్రాలలో నకిలీ విత్తనాలు తయారు చేసిన, విక్రయించినట్లు తెలిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని ఎస్పీ నరసింహ హెచ్చరించారు. జిల్లాలోని నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేందుకు, నకిలీ విత్తనాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం ఎస్పీ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేష్‌తో కలిసి భూత్పూర్ మండల పరిధిలో సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్‌లను, స్టాక్ పాయింట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ రిజిస్టర్, ప్రేమిసెస్ ఆఫ్ లైసెన్స్ రిజిస్టర్, ప్యాకింగ్ లేబల్స్, బల్క్ స్టాక్ రిజిస్టర్, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, డెలివరీ చలాన్లు, ప్రాసెసింగ్ రిజిస్టర్ తనిఖీ చేశారు. వారినుంచి విత్తనాలను సాంపిల్స్ తీసుకుని అగ్రికల్చర్ ల్యాబ్‌కు పంపించారు. ప్రజలు నకిలీ విత్తనాలను కొని మోసపోవద్దని తెలిపారు. ప్రజలందరు అప్రమత్తంగా ఉండి నకిలీ పత్తి విత్తనాలను అమ్మేవారి సమాచారాన్ని అగ్రికల్చర్ అధికారులకు, పోలీసులకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో డిఎస్‌పీ మహేష్, వ్యవసాయశాఖ ఎడి యశ్వంత్, భూత్పూర్ సిఐ రజితరెడ్డి, వ్యవసాయశాఖ ఏఓ మురళి, భూత్పూర్ ఎస్సై పాల్గొన్నారు.

విత్తనాలను తనిఖీ చేస్తున్న ఎస్పీ నరసింహ

తెలంగాణలో కాంగ్రెస్ రావడం ఖాయం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీరయ్య యాదవ్

వీపనగండ్ల, మే 13 ప్రభాతవార్త: కర్ణాటక ప్రజలు రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయడం వలన విజయం సాధించారని ప్రజలు కాంగ్రెస్ మీద నమ్మకంతో గెలిపించడం జరిగిందని వీపనగండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీరయ్య యాదవ్ అన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితలు వెలువడిన తర్వాత కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజార్టీ రావడంతో వీరయాదవ్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇలాంటి ఫలితమే తెలంగాణలో కూడా వస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, నక్కవిష్ణు, గ్రామ కాంగ్రెస్ రైతుసంఘం అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయ సంబరాలు, ర్యాలీ

గద్వాల ప్రతినిధి, మే 13 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లాలో కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ ఆధ్వర్యంలో కర్ణాటకలో జరిగిన ఎన్నిక ల్లో విజయం సాధించడంతో గద్వాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొని బాణాసంచాలు కాలుస్తూ స్వీట్లు పంచుకుంటూ విజయ సంబరాలు జరుపుకున్నారు.

అనాధలైన పిల్లలకు ఆర్థిక సాయం

ఉండవెల్లి, మే 13 ప్రభాతవార్త: మండల పరిధిలోని కంచుపాడు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ఉండవెల్లి ఎస్ఎస్‌సి 2006 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అనాథలైన పిల్లలను ఆదుకోవాలని అన్నారు. ఉండవెల్లి మండలం కంచుపాడు గ్రామంలో ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులను పుష్పావతి, మమత, చైతన్యల కుటుంబాన్ని పరామర్శించారు. అతిపిన్న వయస్సులోనే దంపతులు జమన్న, శాంతమ్మ తల్లిదండ్రులను కోల్పోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. అనాధలైన పిల్లలను ప్రభుత్వం ఆర్థికంగా, విద్యాపంగా వారిని ఆదుకోవాలని వారు నివసిస్తున్న ఇల్లు కూడా కూలేందుకు సిద్ధంగా ఉందని వారిని చూసుకోవడానికి ఎవరు లేరని ప్రభుత్వం ఆర్థికంగానూ ప్రతి విషయంలో ఆదుకోవలని కోరారు. త్వరలోనే వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారికి ఆర్థిక సహాయం పదివేల రూపాయలు అందించారు అలాగే తక్కశిల గ్రామానికి చెందిన బజారన్న, శివ, శ్రీధర్‌రెడ్డి, వాళ్లు కలిసి స్నేహితులతో కూడా ముగ్గురు పేరుమీద బ్యాంకులో లక్ష రూపాయల నగదును ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిపాజిట్ పేపర్లను అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు : ఎస్సై

కెటిదొడ్డి, మే 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో పత్తి, మిరప విత్తనాలు, ఎరువులు అధిక ధరలు విక్రయించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని దుకాణదారులను హెచ్చరించారు. శనివారం నందిన్నె గ్రామంలో పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో ఎస్సై వి. వెంకటేష్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ దుకాణాల్లో పత్తి మిరప విత్తనాలు, ఎరువులు, రికార్డులను పరిశీలించారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై వి. వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఒక ఆవు, నాలుగు గేదెలు మృతి

కెటిదొడ్డి, మే 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలో విద్యుత్ షాక్ తగిలి ఆవు,గేదెలు మృతి చెందాయి. ఈ ఘటన శనివారం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు కుర్వ ఈరన్న పొలంలో వరిగడ్డి మేపటానికి పశువుల యజమాని రోజులాగా ఉదయం ఆవు, గేదెలను మేత మేపటానికి విడిచి వెళ్లాడు. తర్వాత అక్కడి నుంచి యజమాని భోజనం చేయడానికి వెళ్లాడు. తిరిగి మధ్యాహ్నం 1 గం.లకు వచ్చి చూసే సరికి మేత మేసుకుంటూ పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్ అకాల వర్షాలు, గాలులకు కరెంటు స్తంభం వైర్లు కిందికి వేలాడుతూ ఉన్న వైర్లను తగిలి అక్కడికక్కడే పడి మృతి చెందాయి. 1 ఆవు, 4 గేదెలు మృతి చెందాయి. సుమారు రెండు లక్షల ఆస్థి నష్టం వాటిల్లినట్లు యజమాని అన్నారు. యజమాని, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతును ఆదుకోవాలని కోరారు.

హనుమాన్ కబడ్డీ టీం జెర్సీలను ఆవిష్కరించిన జడ్పీ ఛైర్‌పర్సన్

కబడ్డీ జట్టు జెర్సీని ఆవిష్కరిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య

గద్వాల ప్రతినిధి, మే 13 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జడ్పీ ఛైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయంలో హనుమాన్ కబడ్డి టీం జెర్సీలను జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కబడ్డి టీం సభ్యులు మల్దకల్ మండలం మంగంపేట గ్రామ తరపున అయిజలో జరిగే కబడ్డి టోర్నమెంట్‌లో పాల్గొంటున్నట్లు క్రీడాకారులు తెలిపారు. కార్యక్రమంలో హనుమాన్ టీం డ్రెస్ స్పాన్సర్ వెంకటేష్, ధరూర్ రవి, గణేష్, క్రీడాకారులు ఉన్నారు.

రాష్ట్రస్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు

ధరూర్ మండల ఎంపిడిఓ అబ్దుల్ జబ్బార్

గద్వాల ప్రతినిధి, మే 13 ప్రభాతవార్త : రాష్ట్రస్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు రాష్ట్రస్థాయి క్రీడా పోటీల సందర్భంగా మండల స్థాయిలో కూడా నిర్వహించాలని మండలస్థాయి క్రీడా పోటీలు 15,16,17 తేదీలలో ధరూర్ మండలంలో నిర్వహించనున్నారు. మండల కేంద్రానికి రావాల్సిన టీంలు కబడ్డి, ఖోఖో అథ్లెటక్స్, వాలీబాల్, ఫుట్ బాల్, టీంలు గ్రామస్థాయిలో ఒకటికి మించి ఉంటే గ్రామస్థాయిలో పోటీలు నిర్వహించి గెలుపొందిన టీంలను మండల స్థాయికి పంపాలన్నారు. మండలస్థాయి టీంలను డ్రా తీసి ఏఏ టీములు ఏ టీంతో ఆడాలనేది డ్రా ద్వారా నిర్ణయించబడుతుందని మండల స్థాయిలో గెలుపొందిన వారికి ట్రోఫీ,సన్మానంతో జిల్లాస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని ఎంఎ డిఓ జబ్బార్ ఒక ప్రకటనలో తెలిపారు.

యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

- మనస్సు, శరీరాన్ని అనుసంధానం చేసేందుకే యోగాభ్యాసం

వనపర్తి ప్రతినిధి,మే 13 ప్రభాతవార్త : యమ,నియమ ,ఆసన ,ప్రాణాయామ, ప్రత్యాహార,ధారణ,ధ్యాన, సమాధి అనే అంశాలు యోగాలో నిక్షిప్తమై ఉన్నాయని యోగానిపుణులుపేర్కొన్నారు. యమ నియమాలన్ని సమయాల్లో నిర్వర్తించాల్సినవే. మిగతా ఆరు అంశాలు సాయం సంధ్యల్లో నిర్వర్తించదగినవి. సాధారణంగా మనిషి ఒక సారి శ్వాస తీసుకుంటే ఆక్సీజన్ 400 ఎంఎల్ నుండి 500 ఎంఎల్ ఉంటుంది. అదే యోగా సాధనలో ప్రాణాయామం ద్వారా శ్వాస తీసుకుంటే 4000 నుండి 5000 ఎంఎల్ అవసర ముంటుంది.అంటే పదిరెట్లు శ్వాస తీసుకోవడం వల్ల శరీరా నికిప్రాణాయామం చేకూర్చే మేలు ఎంతో తెలుస్తుంది. రోజు వారి దినచర్యలో భాగంగా నిత్యం యోగా సాధన వరుస క్రమంలో చేయాల్సి ఉంటుందని యోగానిపుణుల అభిప్రాయం.యోగా,జాగింగ్ లో పలు రకాలు ఆసనాలు, సూక్ష్మ వ్యాయా మం,ప్రాణాయామం, ధ్యానం, శాంతి సూక్తం. పలు ఆసనాలు సాధన చేయాలని యోగానిపుణుల సలహా..

1.సూర్యనమస్కార్: రెండు కాళ్లను నిటారుగా ఉంచాలి. రెండు చేతులను నమస్కార్ స్థితిలోకి తీసుకెళ్లాలి. అనంతరం సూర్యభగవాణుడు సూర్య నారాయణునికి నమస్కారం చేసుకోవాలి. నమసా ్కర్ స్థితిలోనే నెమ్మదిగా చేతులను కిందకి తీసు కొస్తు పాదాలను తాకించాలి. అనంతరం రెండు చేతులను నేలపై అరచేతులను ఆణించాలి. ఎడమ కాలును వెనక్కి పంపాలి. కుడికాలుపై 1 నిమిషం పాటు అలాగే ఉండాలి. రెండుకాళ్లను వెనక్కి పంపాలి. అనంతరం రెండు అరచేతులపై భారం వేయాలి. వెనక్కి పంపిన ఎడమ కాలును యధాస్థితి లోకి తీసుకరావాలి.అనంతరం కుడికాలును యధాస్థానంలోకి తీసుకురావాలి.నిటారుగా నిలబడి సూర్యనమస్కార్ చేస్తుసూర్య భగవాణునికి నమస్కారం చేయా లి. ఇలా 5సార్లు చేస్తే రక్తప్రసరణకు ఎంతో లాభం చేకూరుతుంది. కాళ్ల నొప్పులు, మోకాళ్లనొప్పులు తొలగిపోతాయి. ఉదయం లేదా సాయంత్రం వేళ 10 నిమిషాల సమయం పాటుసాధన చేస్తే ఆరోగ్యంగాఉంటారని యోగానిపుణుల అభిప్రాయం.

2. వజ్రాసనం: దండాసనంలో కూర్చోవాలి. పద్మాసనంలో కూర్చొని ప్రథమంగా ఎడమకాలును వెనక్కి మడవాలి.అనంతరం కుడికాలును వెనక్కి మడవాలి. రెండు మోకాళ్లపై కళ్లు మూసుకొని ధ్యానం చేస్తు 10 నిమిషాల పాటు వజ్రాసనంలో కూర్చోవాలి. అనంతరం వెనక్కి మడిచిన ఎడమ,కుడి కాలును యధాస్థితికి తీసుకరావాలి.పద్మాసనంలో కూర్చోవాలి. అనంతరం పద్మాసనంలో ఇష్టదై వాన్ని స్మరించుకొని 10 నిమిషాల పాటు ధ్యానం చేయాలి.

3.వక్రాసనం: దండాసనంలోనే కూర్చొని కుడికాలును మడచుకొని తొడవద్ద ఆనిం చాలి. ఎడమ కాలును చక్కగా ఉంచాలి. ఎడమ చేతిని కుడిపాదం వైపు. ఎడమ దిశ పొట్ట మధ్యకు తెచ్చి పాదం వద్ద నిలపాలి.కుడిచేతిని నడుము భాగం వైపు వెనుక భూమిపై చక్కగా ఉంచాలి. మెడను కుడివైపుకు తిప్పాలి. ఇలా రెండవ వైపు చేయాలి. వక్రాసనం ప్రయోజనం: నడుము వద్ద కొవ్వును తగ్గిస్తుంది. కాలే యం, ప్లహమునకు ఎంతో లాభం చేకూరుతుంది.

4. గోముఖాసనం: ప్రథమంగా నేలమీద కూర్చోవాలి. ఎడమ కాలును మడచు కొని మడమను కుడివైపు వద్ద ఉంచాలి. అనంతరం కుడికాలు వంచి ఎడమ పాదం వైపు రెండుమోకాళ్లు ఒకదానికొకటి స్పర్శించునట్లు వేయాలి. కుడిచేతిని పైకి లేపి వీపువైపునకు తిప్పి ఎడమ చేతిని వీపువెనుక నుండి తెచ్చి కుడి చేతిని పట్టు కొని మెడ,నడుము చక్కగా ఉంచాలి. ఒకవైపు నుండి దాదాపుఒకనిమిషంపాటు చేసి అనంతరం ఇదే విధంగా రెండోవైపు చేయాలి. గోముఖాసనం ప్రయోజనం.. అండకోశ వృద్ధి ప్రేగులకు బలం చేకూరుతుంది.ధాతురోగం,బహుమూత్రం,స్త్రీలకు వచ్చే వ్యాధులను నియం త్రించేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. కాలేయం, మూత్రపిండాలకు బలానిస్తుంది. కీళ్లవాతంను తగ్గిస్తుంది.

5. పవన ముక్తాసనం: వెల్లకిలా కాళ్లు రెండు చాపి అనంతరం కాళ్లను మడవాలి.రెండు చేతులతో కాళ్లను పట్టుకొని మోకాళ్లను పొట్ట వైపు మడచినొక్కి పట్టాలి.శ్వాస వదులుతూతలనుపైకి లేపాలి. మెల్లగా శ్వాస తీసుకుంటూ తల,కాళ్లు కింద పెట్టాలి.ఇలా రెండు సార్లు చేస్తే ఉచ్వాస, నిస్వాసలు గాలి వెలుపలికి వచ్చే స్తుంది.పవనముక్తానం సాధనవల్ల కలిగే ప్రయోజనం. గ్యాస్‌ట్రబుల్ ,తేన్పుల సమస్య ఉండదు. పొట్టలోని కొవ్వును తగ్గిస్తుంది. గుండెజబ్బు, కీళ్ల రోగాలు నయమవుతాయి. నడుమునొప్పి తగ్గుతుంది. మలబద్దకం సమస్య తగ్గిపోతుంది.

6. అనులోమ..విలోమ ప్రాణాయామం: ముందుగా నేలపై వెలకిలా నిటారుగా పడుకొని రెండు కాళ్లు పైకెత్తి నిటారుగా ఉంచాలి.తలపై లేచి రెండు కాళ్లను చూస్తు రెండు చేతులు నడుముకు ఆనించి ఉంచాలి. అనంతరం ప్రాణాయామం శ్వాస పీలుస్తు వదులుతూ ధ్యానం చేయాలి. ప్రాణాయామం ద్వారా ప్రయో జనం. నాడులను శుద్ది చేస్తుంది. గుండెలో బ్లాకేజ్‌లను తొలగిస్తుంది. మానసిక రోగాలు దూరమవు తాయి. మెదడుకు శక్తి లభిస్తుంది.రెండు కాళ్లను మడచుకొని పద్మాసన స్థితిలో కూర్చొవ్వాలి. ప్రథమం కుడిచేతి,ఎడమచేతి వేళ్లను యోగ ముద్రలోకి తీసుకెల్లాలి.10 నిమిషాల పాటు ధ్యానం చేయాలి. ధాన్యం అనంతరం కళ్లు తెరచుకొని మళ్లీ ధ్యానం చేస్తు ఇష్టదైవాన్ని స్మరించుకోవాలి.

7.పద్మాసనం.. 8.సూర్యనమస్కార్...

రెండు కాళ్లను నిటారుగా ఉంచాలి. రెండు చేతులను నమస్కార్ స్థితిలోకి తీసుకెళ్లాలి. అనంతరం సూర్యభగవాణుడు సూర్యనారాయణునికి నమస్కారం చేసుకో వాలి. నమసా ్కర్ స్థితిలోనే నెమ్మదిగా చేతులను కిందకి తీసు కొస్తు పాదాలను తాకించాలి. అనంతరం రెండు చేతులను నేలపై అరచేతు లను ఆణించాలి. ఎడమ కాలును వెనక్కి పంపాలి. కుడికాలుపై 1 నిమిషం పాటు అలాగే ఉండాలి. రెండు కాళ్లను వెనక్కి పంపాలి.అనంతరం రెండు అరచేతులపై భారం వేయాలి. వెనక్కి పంపిన ఎడమకాలును యధాస్థితిలోకి తీసుకరావాలి. అనంతరం కుడికాలును యధాస్థానంలోకి తీసుకురావాలి. నిటారుగా నిలబడి సూర్యనమస్కార్ చేస్తు సూర్యభగవాణునికి నమస్కారం చేయాలి.ఇలా 5 సార్లు చేస్తే రక్తప్రసరణకు ఎం తో లాభం చేకూరుతుంది. కాళ్ల నొప్పులు, మోకాళ్లనొప్పులు తొలగిపోతాయి. ఉద యం లేదా సాయం త్రం వేళ 10 నిమిషాల సమయం పాటు సాధన చేస్తే ఆరో గ్యంగా ఉంటా రని యోగానిపుణుల అభిప్రాయం.

పేదల పెళ్లికి ఆర్థిక సహాయం అందచేస్తున్న బాధ్యుల దృశ్యం

పేదల పెళ్లికి రాజు ఆర్థిక సహాయం

సదాశివపేట, మే 13, ప్రభాతవార్త: సంగారెడ్డి నియోజకవర్గంలోని కంది మండలంలోని చేర్యాల గ్రామానికి చెందిన అతినిరుపేద తలారి ఈశ్వరయ్య కుమార్తె వివాహానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు తన వంతుగా 21వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. పిఎంఆర్ ఫౌండేషన్ కంది మండల కన్వీనర్ పేదల పెళ్లి విషయాన్ని రాజు దృష్టికి తేగా వెంటనే స్పందించిన రాజు 21వేల రూపాయలను ఈశ్వరయ్య కుటుంబానికి అందించాలని నగదును పిఎంఆర్ యువసేన బాధ్యులకు అప్పగించగా శనివారం పిఎంఆర్ యువసేన బాధ్యులు ఈశ్వరయ్య కుటుంబానికి అందించారు.

సిఎంఆర్ఫ్ చెక్కు అందచేసిన ఎమ్మెల్యే

సిఎంఆర్ఆఫ్ చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కంగ్టి, మే 13, ప్రభాతవార్త: అనారోగ్యానికి గురైన వ్యక్తి మెరుగైన చికిత్స అందుకునేందుకు నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణి చేశారు. మండలంలోని తడ్కల్ గ్రామానికి చెందిన డి రాములు అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వార 14వేల రూపాయలు మంజూరు చేయించి బాధిత కుటుంబానికి శనివారం అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మనోహర్, జడ్పీటిసి సభ్యులు ఆంజనేయులు, ఎంపిటిసి సభ్యులు శ్రీకాంత్, మాజీ సర్పంచ్ పండరినాథ్‌రావు, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు హన్మంతురెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు హేమద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్టాపనకు రాజుకు గౌడ సంఘం ఆహ్వానం

రాజుకు ఆహ్వాన పత్రికను అందచేస్తున్న గౌడ సంఘం నాయకులు

సదాశివపేట, మే 13, ప్రభాతవార్త: మండలంలోని మద్దికుంట గ్రామంలో నిర్వహించే ఎల్లమ్మ గుడి ఆవరణలో ధ్వజస్థంభం ఏర్పాటు పూజా కార్యక్రమాలకు హాజరు కావాలని గ్రామ గౌడ సంఘం నాయకులు శనివారం బిఆర్ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజును ఆహ్వాన పత్రిక అందచేసి సాదరంగా ఆహ్వానించారు. ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలకు హాజవుతానని గౌడ సంఘం నాయకులు హామి చేయడంతో పాటు ప్రతిష్టాపన కార్యక్రమానికై 11వేల రూపాయలను రాజు అందచేశారు.

48వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ దీక్షలు

మద్దతు పలికిన మాజీ మంత్రి షబ్బీర్‌అలీ

రిలే నిరాహార దీక్ష చేస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులకు మద్దతుగా కూర్చున్న మాజీ మంత్రి షబ్బీర్ అలీ

రామాయంపేట మున్సిపాలిటీ, మే 13, ప్రభాతవార్త ః రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 48వ రోజుకు చేరుకున్నాయి. శనివారం నాడు స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు జేఏసీ దీక్షలకు మద్దతుగా దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షలకు ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్‌అలీ మద్దతు పలికి ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కే ముఖ్య మంత్రిని ఇచ్చిన ఘనత రామాయంపేటదని అన్నారు. అలాంటి ప్రజల అభీష్టం మేరకు రామాయంపేటను డివిజన్‌గా ప్రకటించి ఈ ప్రాంతానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామాయంపేట ప్రజలు గతంలో కూడా 184 రోజులపాటు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోరుతూ దీక్షలు చేశారని, కాని అప్పుడు జిల్లా మంత్రి జేఏసీ నాయకులకు మాయ మాటలు చెప్పి నమ్మించి మోసం చేశారన్నారు. తమ కాంగ్రెస్ పార్టీ పక్షాన రెవెన్యూ డివిజన్ ఉద్యమానికి పూర్తి మద్దతుగా నిలబడి ఉంటామన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారం చేపడుతుందన్నారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయకుంటే తమ ప్రభుత్వంలో ఖచ్చితంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, ఓబీసీ నేత పల్లె రాంచందర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు చింతల యాదగిరి, 1వ వార్డు కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్‌తో పాటు పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టి నాయకులు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో సోమన్నగారి లక్ష్మక్క చిరస్థాయిగా ఉంటారు

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశంగౌడ్

కొల్చారం, మే13 ప్రభాతవార్త: నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల గుండెల్లో టీపీసీసీ మాజీ కార్యదర్శి కీర్తిశేషులు సోమన్నగారి లక్ష్మక్క చిరస్థాయిగా ఉంటారని కౌడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లుగారి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశంగౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మెదక్ జిల్లా కార్యదర్శి మారెల్లి అనిల్, పైతర సర్పంచి వెల్మకన్నె సంతోష ఎల్లేశంలు అన్నారు. శనివారం కొల్చారం బస్టాండ్ ఆవరణలో మాజీ టీపీసీసీ కార్యదర్శి కీర్తిశేషులు సోమన్నగారి లక్ష్మీ వర్ధంతిని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంటీ టీపీసీసీ డెలిగేట్ సోమన్నగారి రవీందర్‌రెడ్డి, మారెల్లి అనిల్, మల్లేశంగౌడ్, ఎల్లేశం, శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు సోమన్నగారి లక్ష్మీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆమె నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాల్గొనేవారని గుర్తు చేశారు. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల్లో లక్ష్మక్క చిరస్థాయిగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్రమ్, గంగసాని మహేశ్వర్‌రెడ్డి, గోవర్ధన్, సమీర్, ఖలీమ్, ఆయుబ్, ఇబ్రహీం, శేఖర్, రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గంగ్వార్ చౌరస్తాలో సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

ఎద్దుమైలారం ఓడిఎఫ్‌లో మిఠాయిలు పంచుతున్న కాంగ్రెస్ నేతల దృశ్యం

ఝరాసంగంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

మోర్గిలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

కర్ణాటక విజయంతో కాంగీ సంబరాలు

న్యాల్‌కల్, మే 13, ప్రభాతవార్త: మండలానికి సరిహద్దులో గల కర్ణాటక రాష్ట్రంలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు శనివారం సంబరాలు చేసుకున్నారు. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండంగారి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గంగ్వార్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి టపాసులు కాల్చుతూ నృత్యాలు చేస్తూ ఒకిరికి ఒకరు మిఠాయిలు తినిపించుకంటూ సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న శాసన సభ ఎన్నికల్లో సైతం కార్నాటక ఫలితాలు పునరావృతం కావడం తథ్య మని తిరుపతిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు బలరాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాములు, విఠల్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎద్దుమైలారం ఓడిఎఫ్‌లో ..

కంది, మే 13, ప్రభాతవార్త: కర్నాటక రాష్ట్రంలో శాసన సభ ఎన్నికల్లో శనివారం విడుదలైన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రావడం పట్ల మండలంలోని ఎద్దుమైలారం ఓడిఎఫ్‌లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. అటుగా వాహనాలపై వెళుతున్న వారిని ఆపి మరీ మిఠాయిలు తినిపించి తమ సంతోషాలను పం చుకున్నారు. తెలంగాణలో రానున్న శాసన సభ ఎన్నికల్లో కర్నాటక ఫలితాలే తెలంగాణలో వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. సర్పంచ్ కాసాల మల్లారెడ్డి, నాయకులు నగేష్, నరేందర్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, అశోక్‌రెడ్డి ఉన్నారు.

ఝరాసంగంలో..

ఝరాసంగం, మే 13, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగంలో శనివారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కర్ణాటక రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజార్టీ స్థానాలు దక్కించుకోవడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. గ్రామ మాజీ సర్పంచ్, నాయకులు పెంట య్య, సంగన్న, రవి స్వామి, సుధాకర్‌రెడ్డి, మున్న పాల్గొన్నారు.

నాగల్‌గిద్ద మండలంలోని...

నాగల్‌గిద్ద, మే 13, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మండలంలోని మోర్గి, కారాముంగి, ముక్తాపూర్, గౌడ్గం జనవాడ తదితర గ్రామాల్లో కర్ణాటక శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షత సాధించడంతో మోర్గిలో నాయకులు సంతోషాలతో సంబరాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చుతూ మిఠాయిలు తినిపించుకుంటూ సంతోషంతో సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్యరావు, సర్పంచ్‌లు అశోక్, అనిత, గుండేరావు, అనిల్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదలలో..

గుమ్మడిదల, మే 13, ప్రభాతవార్త: కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు త్వరలో చరమగీతం పాడేందుకు రోజులు దగ్గర పడ్డాయని దానికి నిదర్శనం కర్ణాటకలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అని శనివారం గుమ్మడిదల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నరసింహారావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రాలలో బ్రహ్మాండంగా భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం నయా జోష్ కర్ణాటక ఎన్నికలతో ఉపొందుకోవడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ఆగడాలను ఇంకా సాగవాని నూకలు చెలికాలం మరికొద్ది రోజుల్లో ముందుందన్నారు. న్యాయానికి అన్యాయానికి, ధర్మానికి అధర్మానికి జరిగిన కర్ణాటక కురుక్షేత్రం యుద్ధంలో కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ 136 స్థానాలు గెలుచుకున్న సందర్భంగా గుమ్మడిదల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి పటాకులు కాల్చుతూ, మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. టిపిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు వీరారెడ్డి, ఎంపిటిసి నాగేంద్రగౌడ్, గోవర్ధన్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, జయశంకర్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, బాలరాజ్, మల్లేశం, సాయి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చౌటకూరులో ..

చౌటకూరు, మే 13, ప్రభాతవార్త: కర్నాటక రాష్ట్రంలో ఈ నెల 10వ తారీఖున జరిగిన శాసన సభ ఎన్నికల్లో కర్ణాటక ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మెజార్టీ అందించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు శనివారం మండలంలో సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రమైన చౌటకూరులో కార్యకర్తలు నిర్వహించిన విజయోత్సవ ర్యాలీని ఉమ్మడి రాష్ట్ర డిప్యూటీ సిఎం దామోదర్ రాజనర్సింహా ప్రారంబించి వారితో కలిసి సంబరాలు చేసుకున్నారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి గ్రామంలోని పురవీధుల గుండా టపాసులు కాల్చుతూ, నృత్యాలు చేస్తూ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్, నాయకులు రామాగౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, మహమ్మద్ కైసర్ వర్కల, రమేష్, రామచందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుల్కల్‌లో..

పుల్కల్, మే 13, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పుల్కల్‌లో శనివారం కాంగ్రెస్ నాయకులు కర్ణాటక రాష్ట్ర శాసన సభ ఎన్నికల ఫలితాలపై సంబరాలు చేసుకున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీని కన్నడీగులు కట్టబెట్టడంతో కాంగ్రెస్ నాయకుల ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు డప్పు చప్పుళ్ల మధ్య టపాసులు కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, అంజయ్య, రామచందర్‌రెడ్డి, దుర్గయ్య, కమల్‌రెడ్డి, బోయిని శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ఇమ్రాన్, సాజిద్, నాగేష్, ప్రశాంత్ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్, మే 13, ప్రభాతవార్త: కర్ణాటక రాష్ట్రంలో శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజార్టీ సాధించడం పట్ల నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు శనివారం సంబరాలు చేసుకున్నారు. పట్టణంలో డప్పు చప్పుళ్ల మధ్య నాయకులు నృత్యాలు చేస్తూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని జాతీయ రహదారి పక్కలో గల అతిథి గృహం నుంచి బ్యాండ్ చప్పుళ్ల మధ్య టపాసులు కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ విజయోత్సవాలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. జాతీయ రహదారిపై గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, మండల అధ్యక్షులు పి నరసింహారెడ్డి, నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, శుక్లవర్ధన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, ఝరాసంగం జడ్పీటిసి సభ్యులు వినీల నరేష్, మాజీ వైస్ చైర్మన్ ఎండి ఖాజా, చంద్రశేఖర్‌రెడ్డి, నసురుల్లాఖాన్, న్యాయవాది గోపాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఉదయ్‌శంకర్ పాటిల్, నియోజకవర్గ ఇంచార్జి నరేష్‌గౌడ్, నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, నాగిరెడ్డి, మల్లికార్జున్, జాఫర్, శేకర్ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో..

రామాయంపేట మున్సిపాలిటీ, మే 13, ప్రభాతవార్త ః కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల రామాయంపేట పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. శనివారం నాడు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదల అయి కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నందున దేశవ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. బారీఎత్తున బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కూడా ఇలాంటి ఫలితాలే రాబట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చింతల యాదగిరి, జిల్లా ఓబీసీ నేత పల్లె రాంచందర్‌గౌడ్, కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్, పార్టీ నేతలు నాగులు, భూమ కిషన్, రొయ్యల హరిప్రసాద్, విప్లవ్‌కుమార్, సాల్‌మాన్ రాజు, యూత్ నాయకులు భాను, మర్కు సతీష్ సాగర్, బొట్ల బాబుతో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

తెలంగాణలో కూడా కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

టీపీసీసీ ప్రతినిధి చౌదరి సుప్రభాతరావు

తెలంగాణ రాష్ట్రంలో కూడా రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయడం ఖాయమని టీపీసీసీ ప్రతినిధి చౌదరి సుప్రభాతరావు అన్నారు. శనివారం నాడు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల ఆయన హర్షం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇదే విధంగా దేశంలో అన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం రానుందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో తెరాస ప్రభుత్వానికి నూకలు చెల్లాయని, రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పాలన పట్ల ఎంతో అసంతృప్తితో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఖచ్చితంగా అధికారాన్ని ఇస్తారన్న నమ్మకం తమకు ఉందన్నారు.

గుమ్మడిదలలో సంబరాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

చౌటకూరులో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

పుల్కల్‌లో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నేతలు

జహీరాబాద్‌లో కర్ణాటక విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

మహార్యాలీ గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న లింగాయత్ బాధ్యుల దృశ్యం

మహార్యాలీ గోడ పత్రిక ఆవిష్కరణ

న్యాల్‌కల్, మే 13, ప్రభాతవార్త: లింగాయత్‌లు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం జూన్ 4వ తారీఖున రాష్ట్ర రాజదాని హైద్రాబాద్‌లోని నాంపల్లిలో గల ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించే మహార్యాలీని జయప్రదం చేయాలంటూ వీరశైవలింగాయత్ బాధ్యులు శనివారం మండలంలోని పలు గ్రామాల్లో వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. మండలంలోని హద్నూర్ గ్రామంతో పాటు రేజింతల్, న్యామతాబాద్, గుంజోటి, రుక్మాపూర్, గంగ్వార్, మిర్జాపూర్(బి), ఖలీల్‌పూర్ తదితర గ్రామాల్లో లింగాయత్ సమాజ్ బాధ్యులు గోడ పత్రికలను ఆవిష్కరించడంతో పాటు గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో గోడపత్రికలను అంటించారు. వీరశైవులను ఓబిసిగా ప్రకటించడం, ఢిల్లీలో నిర్మించిన కొత్త పార్లమెంట్ భవనానికి అనుభవ మండపము అని నామకరణం చేయడం, అందరి వాడు మహాత్మా బసవేశ్వరుడి సూక్తులను భారత దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కెజి నుంచి పిజి వరకు పాఠ్యపుస్తకాల్లో ప్రచురించడం, పేద లింగాయత్‌ల ఉన్నతికి ఆర్థిక సహకారంతో లింగాయత్ కార్పోరేషన్ ఏర్పాటు చేయడం లాంటి డిమాండ్‌లతో మహార్యాలీని నిర్వహిస్తున్నట్లు, హైద్రాబాద్‌కు తరలేందుకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు, అందుకు ఆయా గ్రామాల వారు ముందస్తుగా లింగాయత్ సమాజ్‌కు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వివరించారు. బాధ్యులు సూచించారు.

నేటి యువతకు ఆదర్శం ఈ గిరిజన బిడ్డా...

సమాజ సేవలో ముందు - ఆ సేవలకు గుర్తింపులేన్నో..

ఇప్పుడు అనాథ యువతికి జీవితాన్ని ఇస్తూ...

చిన్నశంకరంపేట,మే13, ప్రభాతవార్త: తాను ఒక సమాజ సేవకుడు.... సమాజ సేవలో ముందుంటున్నాడు ఆ యువకుడు... సామాజిక సేవ చేసి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఎక్కడ ఎవరూ పిలిచిన సహాయం అడిగితే అలోచించకుండా వెంటనే ముందుండే వాడు. అతడే చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ తండాకు చెందిన డా,,శివ. తండ్రి బాల్ సింగ్ తన చిన్నప్పుడే మరణించగా తల్లి పూలాబాయి, కుమారుడిని అన్నితానై వ్యవసాయ పనులు చేసుకుంటూ చదివిస్తూ, పెంచింది. ఒకటవ తరగతి నుండి పిజి వరకు ప్రభుత్వ కళాశాలలోనే పూర్తి చేశాడు. తాను సమాజానికి సేవ చేయాలనే చిన్నప్పుటి నుండే కలలు కనే వాడు. పెళ్లి వద్దనుకొని సమాజ సేవకే నిమగ్నమయ్యాడు. ఈ క్రమంలో సానీక్ష ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థను స్థాపించి పేదలకు సేవ చేయడం ప్రారంభించాడు. చిన్నప్పుడే తల్లితండ్రులు జీవన్ నాయక్, యమునలను కోల్పోయి ఒంటరిదైంది. బంధువుల ఇండ్లలో పెరిగి డిగ్రీ వరకు పూర్తి చేసి తాను కూడ వివాహం వద్దనుకొని సమాజ సేవే ముఖ్యం అని అనేక సేవా కార్యక్రమాలు చేపట్టింది. ఈ క్రమంలో శివ, స్వరూపలు ఒకరికి ఒకరు సేవ చేస్తుండగా పరిచయం అయ్యారు. ఇద్దరికి సమాజం పట్ల ఉన్న గౌరవం, సేవ చేయాలనే సంకల్పం ఉండటంతో అనాథ అయిన స్వరూపాను వివాహం చేసుకోవడానికి శివ ముందుకు వచ్చాడు. వివాహం కూడ తన ఇంటి వద్దనే ఈ నెల 14న ఆదివారం నాడు చేసుకోనున్నట్లు శివ తెలిపాడు. తాము ఇద్దరం ఒకటై సమాజానికి మున్ముందు అనేక సేవ కార్యక్రమాలు చేస్తామని శివ తెలిపాడు. శివ నేటి యువతకు ఆదర్శం..

విద్యార్థులను ఘనంగా సన్మానించిన జెడ్పీటీసీ

శివ్వంపేట, మే13 ప్రభాతవార్త: ఈ విద్యా సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన వరగంటి సంతోష్, పత్రాల దేవేందర్‌గౌడ్‌ల కుమార్తెలు సిరి చందన, శ్రీజగౌడ్‌లను ప్రముఖ సంఘ సేవకులు, శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు కూడా తెలిపారు. ఇదే ఉత్సాహంతో కూడా రాబోయే విద్యా సంవత్సరాల్లో కూడా మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని మహేషనగుప్త మాట్లాడుతూ ఆహ్వానించారు.

30 వేలతో నీటి సమస్యను పరిష్కరించిన మహేష్‌గుప్త..

మండల పరిధిలోని రెడ్యా గ్రామ పంచాయితీ పరిధిలో నీటి సమస్యల ఉన్నందున తన స్వంత నిధులు 30 వేల రూపాయల విలువ చేసి బోరు మోటార్‌ను అందజేసి శుక్రవారం నీటిని అందించి సమస్యను పరిష్కరించారు. ఏ గ్రామంలో నీటి సమస్య ఉన్నా తాను పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

రెండు కుటుంబాలను ఆదుకున్న జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త..

మండల పరిధిలోని వెంక్య గిరిజన తండాకు చెందిన బానోత్ దాటిరామ్ కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదే తండాకు చెందిన సునావత్ దేవత్ కుటుంబాన్ని పరామర్శించి మరో 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబానికి ధైర్యం కల్పించారు. బాధిత కుటుంబాలకు తాను ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఆదుకుంటానని ధైర్యం కల్పించారు.

లక్ష్మాపూర్‌లో ఘనంగా కుస్తీ పోటీలు

పెద్దశంకరంపేట, మే13 ప్రభాతవార్త:

మాణిక్ ప్రభు జాతర ఉత్సవాల్లో భాగంగా పెద్దశంకరంపేట మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్‌లో శనివారం నిర్వహించినకుస్తీ పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్న వస్తాదుల నుండి మల్ల యోధుల వరకు ఈ కుస్తీ పోటీలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పెద్దశంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలతో పాటు వివిధ మండలాలు ప్రక్క ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో మల్ల యోధులు పోటీల్లో పాలొనగని తమ పావిణ్యాన్ని చాటుకున్నారు. నారాయణఖేడ్, కల్హేర్, సిర్గాపూర్, తడకల్, పిట్లం, తదితర ప్రాంతాల నుండి మల్లయోధులు కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు లక్ష్మాపూర్ గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు ఈ కుస్తీ పోటీలను తిలకించడానికి తరలివచ్చారు. కేస్తీ పోటీల్లో గెలుపొందిన వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కవిత రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పల్లె రవి, పల్లె కృష్ణ, శ్రీశైలం, శ్రీనివాస్, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెద్దశంకరంపేటలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**పెద్దశంక